తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 8 అక్టోబర్ 2024 | పేజీలు : 20



# మల్లారెడ్డి స్కెచ్ మామూలుగా లేదుగా?

**ఒకే దెబ్బకు మోదీ, రేవంత్ తో ఫ్రెండ్షిప్!**

**నేడు మల్లారెడ్డి టీడీపీలోకి వెళ్తారనే ప్రచారం**

**అప్పట్లో హస్తం గూటికి చేరతారని టాక్!**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

కూల్చివేతలు,కేసుల భయంతో మాజీ మంత్రి మల్లారెడ్డి కొత్త స్కెచ్ వేశారా? కాంగ్రెస్ లో చేరేందుకు పరిస్థితులు అనుకూలించకపోవడం తో రూటు మార్చారా? బీజేపీలో చేరకుండానే కేంద్రం నుంచి, కాంగ్రెస్ లో చేరకుండానే రేవంత్ సర్కార్ నుంచి ఇబ్బందులు రాకుండా ఉండేలా వ్యూహాలు రచిస్తున్నారా? ఈ రోజు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే ఈ ప్రశ్నలకు సమాధానం అవుననే జవాబు వినిపిస్తోంది. ఈ రోజు ఆకస్మాత్తుగా ఏపీ రాజధాని అమరావతిలో ప్రత్యక్ష్యమయ్యారు మల్లారెడ్డి. అల్లుడు రాజశేఖర్ రెడ్డి, వియ్యంకుడు తీగల కృష్ణారెడ్డిని వెంట బెట్టుకుని మల్లారెడ్డి చంద్రబాబును కలిశారు. తన మనవరాలు వివాహానికి రావాలని ఆహ్వానించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ సమావేశం అనంతరం బయటకు వచ్చిన తీగల కృష్ణారెడ్డి తాను టీడీపీలో చేరబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తనతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు - మిగతా2లో



## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

- హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది
- రిజిస్ట్రేషన్లు పడిపోయాయి... ఆదాయం తగ్గిపోయింది
- హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి భయాన్ని సృష్టించాడు.
- పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..
- రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పనిమంతుడని పందిరేపిస్తే పిల్లి తోక తగిలి కూలిందట.. గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడు కోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ - మిగతా2లో

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

- అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది.
- తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు
- హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్
- హైడ్రాపై తప్పుడు ప్రచారం మానుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాదులో చెరువుల్లో ఆక్రమణలు
- హైడ్రా తీసుకువచ్చి ఆక్రమణలు తొలగిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- ప్రజలకు మేలు చేస్తుంటే తప్పుడు ప్రచారాలేంటన్న భట్టి



హైదరాబాద్

తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్ అని ఆయన ఈ సందరరేగా అభివరి?ంచారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే తమ - మిగతా2లో

## మల్లారెడ్డి స్కెచ్ మామూలుగా లేదుగా?

-మొదటిపేజీ తరువాయి

సైతం ఆ పార్టీలో చేరుతారని ప్రకటించారు.

నేడు మల్లారెడ్డి టీడీపీలోకి వెళ్తారనే ప్రచారం ఆ సమయంలో ఆయన పక్కనే ఉన్నారు మల్లారెడ్డి. అయితే మల్లారెడ్డి కూడా టీడీపీలోకి వెళ్తారనే ప్రచారం ఈ రోజు ఉదయం నుంచి జోరుగా సాగుతోంది. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మల్లారెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. కాలేజీల్లో అక్రమ నిర్మాణాలు, భూ కుంభకోణాలు ఇలా రోజుకో వివాదం ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. మల్లారెడ్డి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీలో కొన్ని భవనాలను సైతం కూల్చివేసింది రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం. ఆ సమయంలో రేవంత్ రెడ్డిని కలిసేందుకు మల్లారెడ్డి ప్రయత్నించినా అపాయిట్మెంట్ దొరకలేదు. దీంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి గోడు వెళ్ల బోసుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ లో చేరేందుకు కూడా మల్లారెడ్డి సిద్ధమయ్యారన్న వార్తలు వినిపించాయి.

అప్పట్లో హస్తం గూటికి చేరుతారని టాక్!

మల్లారెడ్డే మనసు మార్చుకున్నారో? లేక కాంగ్రెస్ పెద్దలే వద్దన్నారో? తెలియదు కానీ ఆయన హస్తం గూటికి మాత్రం చేరలేదు. దీంతో మళ్లీ అప్పుడప్పుడు బీఆర్ఎస్ పార్టీలో హడావుడి చేస్తూ వస్తున్నారు మల్లారెడ్డి. అయితే ఈ రోజు అనూహ్యంగా ఆయన చంద్రబాబును కలవడంతో కొత్త చర్చ మొదలైంది. మల్లారెడ్డి టీడీపీలోకి చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీలో చేరడం ద్వారా కేంద్రం నుంచి సపోర్ట్ పొందొచ్చని మల్లారెడ్డి భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

**దీంతో పాటు రేవంత్ రెడ్డి,**

చంద్రబాబు సన్నిహిత్యం కూడా తనకు అనుకూలంగా మారుతుందని మల్లారెడ్డి లెక్కలు వేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి తన బిల్డింగ్ లపైకి బుల్డోజర్లను పంపించినా ఆస్తులపైకి అధికారులను పంపించినా చంద్రబాబు తో చెప్పించి ఆపించవచ్చని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా ఒకే సారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం పొందడానికి మల్లారెడ్డి స్కెచ్ వేశారన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. ఐతే ఈ టాక్ నిజం అవుతుందా? టీడీపీలో చేరినంత మాత్రాన రేవంత్ సర్కార్ ఆయనను వదిలిపెడుతుందా? అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు ఎదురు చూడాల్సిందే!

## పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు

**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కు మధ్య సోషల్ మీడియా వేదికగా మొదలైన వార్ ఇప్పటికీ కొనసాగుతోంది. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రకాష్ రాజ్ తప్పు పడుతూ వరుస ట్వీట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్‌పై ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ ఫుట్‌బాల్ లాంటివారు. ఆయనను ఎవరైనా ఉపయోగించుకుంటారు. పవన్ చెబుతున్నట్లు సనాతన ధర్మం, హిందూ మతం ప్రమాదంలో లేవు. కేవలం బీజేపీ మాత్రమే ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు.

## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

-మొదటిపేజీ తరువాయి

పంపి భయాన్ని సృష్టించాడు. తీరా చూస్తే, రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. అయ్యా.. నువ్వు కొత్తగా ఆదాయం స ృష్టించుడు లేకుండా పాయే. కానీ, ఉన్నది ఊడగొడుతున్నవ్. ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నావో అర్థమైతుందా? నీ ఫోర్ బ్రదర్ సిటీపై ఫోకస్ చేసి, అక్కడ క ృత్రిమ రియల్ బూమ్ కోసం ఆలోచిస్తున్నట్లున్నవ్ సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతది. ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి తెలంగాణను! అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

**మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలట.. రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పులపాలైంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆరాటేం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందరరేగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నమని చెప్పారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ కోసం గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ పరిరక్షణే తమ లక్ష్యమని, హైడ్రాపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలని పాటుపడుతుంటే, అసత్య ప్రచారాలేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అంటేనే కొండలు, గుట్టలు, చెరువులు, పార్కులు అని అభివరి?ంచారు. అనేక చెరువులు, పార్కులు కబ్జాలకు గురయ్యాయని భట్టి విక్రమార్క వివరించారు. నగరంలో చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని తెలిపారు.

మూసీ ప్రక్షాళన సమాజ శ్రేయస్సు కోసమేనని, మూసీని మణిహారంలా మార్చాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. మెరుగైన హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ అభిమతమని, ఇందులో ప్రజా అజెండా తప్ప వ్యక్తిగత అజెండా లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మూసీ బాధితులను తప్పకుండా ఆదుకుంటామని, తొలగించిన ఇళ్లకు బదులు మరో చోట ఇళ్లు ఇచ్చే బాధ్యత తమదేనని ఉద్ఘాటించారు. కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయన్నారు. చెరువుల



అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా అనేది తమకు లేదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత అజెండాలు అనేవే లేవని ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

హైదారబాద్ నగరంలోనే కాదు.. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడుతున్నారు. అలాంటి వేళ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

**సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. సింగరేణిపై ఆధారపడి ఎన్నో వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు నమోదయ్యింది. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాన్నారు. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర?యించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన



-దుబ్బాక బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

రాయపోల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి

దుబ్బాక మున్సిపాలిటీ ,కమ్మర్పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గామాతదేవి శరణనవరాత్రులు సందర్భంగా హిందూ వాహిని సేవా సమితి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారుబీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అమ్మవారిని



దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వితరణ కార్యక్రమంలో కత్తి కార్తిక గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి పాడి పంటలు బాగుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కరిపే రామచంద్రం సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి నరసయ్య భూపాల్ రెడ్డి చందర్ రెడ్డి రాజు మల్లారెడ్డి పి రాజు కామేజీ అనురాధ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి కృషి



-ట్రస్మా యజమాన్యాల సహకారంతో పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

-సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సమావేశం

హుస్నాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల అభివ ృద్ధికి క ృషి చేసిన తనను ట్రస్మా యాజమాన్యాల సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు యాదగిరి శేఖర్ రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాలలో 2500 పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని ఆయా పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులతో పాటు, ఆయా పాఠశాలలో



చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ సహకారం అందిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు గాక వివిధ రంగాలలో పనిచేస్తున్న పట్టభద్రులు తనకు మద్దతు ఇస్తున్నారని అన్నారు. తనపై ప్రతిపక్ష నాయకులు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి వైదొలిగారని, మళ్లీ అదే పునరావ ృతం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కానీ తాను ట్రస్మా సంక్షేమం కొరకు అప్పుడున్న పరిస్థితులలో వైదొలగవలసి వచ్చిందని తద్వారా ప్రైవేట్ పాఠశాలల కొన్ని కీలక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఖచ్చితంగా నిలబడి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు నిరుద్యోగ భ ృతి ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పట్టబద్రుల అప్లికేషన్ దరఖాస్తు విడుదల చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉచితంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ దరఖాస్తును నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ట్రెజరర్ రంగు శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, సమ్మిరెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

హుస్నాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, ఆరేపల్లి చెరువు వద్ద సోమవారం బతుకమ్మ ఏర్పాట్లను పురపాలక సంఘం చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ఆడపడుచులకు అన్ని రకాల సౌకర్యాలు లైటింగ్, బతుకమ్మ ఆడే ప్రదేశంలో శుభ్రం చేయించాలని అన్నారు. బతుకమ్మ పండుగకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్స్ పున్న లావణ్య సది, మ్యదరబోయిన వేణు, మ్యదరబోయిన శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ ప ృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ప్రారంభం



కోహెడ అక్టోబర్.07 (ప్రజా జ్యోతి)

ఎలక్ట్రికల్ వాహనాలు..పర్యావరణానికి మేలు చేస్తాయి, రవాణా ఖర్చులను తగ్గిస్తాయి, మరియు రోజువారీ ప్రయాణాలకు సౌకర్యవంతంగా ఉంటుంది అని నిర్వాహకులు పలుమారు సంతోష్ అన్నారు.కోహెడ మండల కేంద్రమైన గ్రామంలోని గ్రామపంచాయతీ దుకాణంలో సోమవారం నేచర్ ఏజెన్సీస్ శాఖ.. ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్‌ను ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా.. ప్రారంభించిన, ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్‌ను కోహెడ మండల ప్రజలతో పాటు స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పలుమారు సంతోష్, జాల శ్రీనివాస్ తెలిపారు. 15 వేలు చెల్లించి బుకింగ్ చేసుకుంటే మంచి ఆదాయం వస్తుందని, ఎలక్ట్రిక్ వాహనాలతో పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. గ ృహిణులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వ్యాపారులు, పదవీ విరమణ పొందిన వారు, అనుభవజ్ఞులు, విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని షోరూం నిర్వాహకులు తెలియజేశారు.

## చందు మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెస్,వెంకటేష్ మహారాజ్





బషీరాబాద్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రము లో సోమవారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల మైదానంలో మాజీ మంత్రి కీర్తి శే శ్రీ యం చందు మహరాజ్ గారి జ్ఞాపకర్థం చందు మహరాజ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభం చేయడానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెస్ వెంకటేష్ మహరాజ్ చందుమహరాజ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఇరు జట్టులను పరిచయం చేసి టాస్ వేసి క్రికెట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మునీర్,సత్యం, పవన్ ఠాకూర్, నరేష్ చౌవాన్ ,సాయిగౌడ్, సిద్ధార్థ,రాము నాయక్, మస్తాన్, పార్టీ కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి 'షీ' టీమ్ పోలీసుల అవగాహన కార్యక్రమం



పరిగి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అలాగే పరిగి డీఎస్పీ కరుణా సాగర్ రెడ్డి ఆదేశానుసారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్ స్టాండ్ లో పరిగి సబ్ డివిజన్ 'షీ' టీమ్ ఇంచార్జ్ నర్సింలు సమక్షంలో ఈ అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం..

1)మహిళ పై జరుగుతున్న నేరాలు 2 )100డైయల్ 'షీ' టీమ్ నం - 181 3) సీసీ కెమెరాలు 4)బాల్య వివాహాలు 5)బాలకార్మికవ్యవస్థ 6)కమ్యూనిటీ పోలిసింగ్ 7)మానవ అక్రమ రవాణా 8)మద్యపాన నిషేధంబి. 9)బ్యాంకింగ్ ఆపాల్గొన్నారు 10)గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం 11) సైబర్ క్రైమ్ 1930 నం. పై అవగాహన వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ ఇ.వెంకటయ్య, కంట్రోలర్ ఈ ఎల్లయ్య, ప్రయాణికులు, 'షీ'టీమ్ సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.

# త్రాగునిటీ సమస్యను వెంటనే పరిష్కరించాలి



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 07 :



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపల్ గ్రామంలో ఎస్.సి కాలనిలో త్రాగునిటీ కోసం అల్లుడుతున్న ఎస్.సి కాలనీ వాసులు ఘత నెల రోజులుగా కాలనిలో బోర్ రిపేరుకు రావడంతో త్రాగునిటీ కోసం కాలానివాసులు అల్లుడుతున్నారు.ఇట్టి విషయం శివకుమార్,శ్రీను,ప్రశాంత్,మహిళలు పంచాయతీ కార్యదర్శి ద ృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోడం లేదని కాలనీ వాసులు తెలిపారు.ఇట్టి విషయం పైన అధికారులు స్పందించి త్రాగు నీటి సమస్య పరిష్కారం చెయ్యాలని కాలనీవాసులు అధికారులను కోరారు.

# మహిళా శక్తి క్యాంటీన్లకు వడ్డీ లేని రుణాలు





-ప్రజల అవసరాలకు అనుగుణంగా మంచి నాణ్యమైన ఆహారం

-మహిళలు ఆర్థికంగా ఎదిగేలా క్యాంటీన్లు ఉపయోగపడాలి

-ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హుస్నాబాద్ బస్సు డిపో రోడ్డులో శ్రీ భవాని స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో వివిధ రకాల వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా ఆర్థిక స్వావలంబన జరగాలని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మున్సిపల్, ప్రభుత్వ కార్యాలయాలు అనేక ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా ఇందిరా శక్తి క్యాంటీన్ కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంటీన్ లకుఎలాంటి వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం వాటిని ప్రమోట్ చేయడం జరుగుతుందన్నారు. శ్రీ భవానీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోనే మొదటి మహిళా క్యాంటీన్ హుస్నాబాద్ లో బస్ డిపో రోడ్డు లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మంచి నాణ్యమైన ఆహారం



అందించడం జరుగుతుందని తెలిపారు. రుచికరమైన ఆహారపదార్థాలు అందించే విధంగా మహిళా సంఘాలు శ్రమపడి, ఆర్థికంగా ఎదిగేలా తినడానికి సంబంధించిన అవసరాలు తీర్చే విధంగా ఈ క్యాంటీన్ లో ఉపయోగపడాలని అన్నారు. స్వప్న నేత ృత్వంలో జరుగుతున్నా మహిళా క్యాంటీన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో శ్రీ ఆదర్శ ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఎలక్ట్రిక్ బైక్ కీ అందుకొని శ్రీ ఆదర్శ ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ బైక్ షో యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత, మున్సిపల్ కౌన్సిలర్ లు, ముఖ్య నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు, అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, ఎండి హసన్, ఆర్డీఓ రామ్మూర్తి, తాసిల్దార్ రవీందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు మిషన్ భగీరథ నీళ్లను ఉపయోగించుకోవాలి

-ఈ ఈ చల్మారెడ్డి

మోమిన్ పేట్ అక్టోబర్ 7( ప్రజా జ్యోతి )

గ్రామీణ ప్రాంత ప్రజలు మిషన్ భగీరథ నీళ్లను ఉపయోగించుకోవాలని ఈ ఈ చల్మారెడ్డి అన్నారు మోమిన్ పెట్ మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ అభిషేక్ ఆధ్వర్యంలో గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలని ద ృక్పదముతో మిషన్ భగీరథ నీళ్లను ఏర్పాటు చేశారు 300 కిలోమీటర్ల దూరం నుంచి మన గ్రామాలకు నీళ్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించడమే లక్ష్యంగా తీసుకొని గ్రామీణ ప్రాంత ప్రజలకు నీళ్లు అందిస్తుందని ఆయన అన్నారు ప్రతి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతంలో అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంకులు ఏర్పాటుచేసి గ్రామాలలో ప్రజలకు నీళ్లు అందిస్తుందని అన్నారు మన గ్రామాలలో మంటి మంచినీటి ట్యాంకులు పైపులు లైన్లో దగ్గర ఇలాంటి చెత్తాచెదారం లేకుండా చూసుకునే బాధ్యత వాటర్ మెన్లది ఉంటుందని ఆయన అన్నారు పరిశుభ్రమైన వాటర్ ను గ్రామాలలో ప్రజలకు అందించాలని సూచించారు బోరు బావుల నీళ్లు త్రాగడం వలన అందులో ఫ్లోరైడ్ ఉండడం వలన మనుషులకు కాళ్ల నొప్పులు నడుము నొప్పులు వచ్చే అవకాశం ఉందని అన్నారు ప్రతి



మనిషికి వంద లీటర్ల నీళ్లు ఉపయోగించడానికి అందిస్తుందని అన్నారు గ్రామంలో జనాభాను బట్టి నీళ్లు వదిలి ఈ విధంగా సరిచేసుకోవాలని వాటర్ మెన్ లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ యాదగిరి మిషన్ భగీరథ డిప్యూటీ ఈ ఈ గ్రీడీ సువర్చల డిప్యూటీ ఈ ఈ ఇంట్రా రత్న ప్రసాద్ ఏ ఈ అభిషేక్ ఆయా గ్రామ వాటర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు

# ట్యూబ్ లైట్ ఫ్యాన్ విద్యుత్ లేక అంధకారంలో ఉంటున్న అంగన్వాడి సెంటర్




**-సబ్ కలెక్టర్ ఆదేశాలు ఉన్న పట్టించుకోని అధికారులు**

**-ఇంకెంతకాలం ఈ దుస్థితి**

**నవాబుపేట్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

విద్యుత్ సరఫరా లేక అంగన్వాడి సెంటర్లో అంధకారంలో ఉంటున్న నేటికి అనేక ఇబ్బందులు పడుతున్న బాలింతలు చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని అంగన్వాడి సెంటర్లో బాలింతలు చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ నెల 24వ తేదీన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఫుల్ మామిడి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆ సెంటర్లో విద్యుత్ సరఫరా లేకపోవడం ట్యూబ్ లైట్ ఫ్యాన్ లేకపోవడంతో సంబంధిత సిబ్బందికి వెంటనే విద్యుత్ సరఫరాతో పాటు ట్యూబ్ లైట్ ఫ్యాన్ బిగించాలని ఆదేశించారు. సుమారు 15 రోజులు గడిచిన గాని ఇప్పటివరకు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడం ఇంతవరకు సమంజసం సంబంధిత అధికారులు ఆలోచించాలన్నారు. ఈ అంగన్వాడి ఒక్క సెంటర్ కాకుండా మండల పరిధిలోని మరిన్ని అంగన్వాడీ సెంటర్లలో ఇదే దుస్థితి నెలకొంది అన్నారు. బాలింతలు అంగన్వాడి సెంటర్లలో పౌష్టిక ఆహారం తినే సమయంలో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు అంగన్వాడి సెంటర్ల కోసం ట్యూబ్ లైట్ ఫ్యాన్ ఇచ్చిన కానీ ఇంతవరకు బిగించకపోవడం ఎంత నిర్లక్ష్యంలో సంబంధిత అధికారులు ఉన్నారు ఒకసారి ఆలోచించవలసిన విషయం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి అంగన్వాడి సెంటర్లలో విద్యుత్ సరఫరాతో పాటు ట్యూబ్ లైట్, ఫ్యాన్ బిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.




# మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ ను సన్మానించిన మత పెద్దలు



**కొడంగల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్:**

కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ ఎన్నికైనందున ఉపసర్పంచ్ గౌసన్ మత పెద్దలతో కలిసి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు . ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని రైతుల కోసం వారి అభివ ృద్ధి కోసం వెన్నంటి ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ హుస్సేన్ , ఆయుఖాన్ , కాసిం అలీ , రఫిక్ , ఇసాక్ పాషా, బాబా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరిధాన్యం కొనుగోలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**

రైతులు ఇబ్బంది పడకుండా ఐకేపీ కేంద్రాల ద్వారా వానాకాలం పంట వరిధాన్యంను కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీక ృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ చాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని ఐకేపీ 21, పిఎసిఎస్ 62,డి సి ఏం ఎస్ 22, ఎఫ్ పి ఓ 02 , మొత్తం ఐ కేపి 107 కేంద్రాల ద్వారా 100 శాతం వరిధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. జిల్లాలో ఒక లక్ష 30 వేల ఎకరాలలో వరి పంట సాగైనందున, లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని, గత యాసంగిలో ఏర్పాటు చేసినట్లుగానే ఐ.కె.పి ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటాల్ కు రూ 2320, సాధారణ రకంనకు రూ. 2300 లు సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు , కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, డి ఎం విజయలక్ష్మి , వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీచర్ పోస్టు భర్తీలో మాదిగలకు అన్యాయం

**-ఈనెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**

**-ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల సీనియర్ నాయకులు చిట్టిగిద్ద కిష్టయ్య**

**నవాబుపేట్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**



టీచర్ పోస్టుల భర్తీలో మాదిగలకు ద్రోహం జరుగుతుందని వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిటిగిద్ద కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్లు ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 110.62 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మకద్రోహం అన్నారు మాదిగల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందన్నారు. 30 ఏళ్ల పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సాధించుకుంటే టీచర్ పోస్టులు అన్యాయం జరుగుతుందన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయవలసిన అవసరం లేదని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టుల నియామకాలను మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవటానికి మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదికి వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంబేద్కర్ విగ్రహాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కొడంగల్ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్:**

కోడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి అందులో గౌరమ్మను ప్రతిష్టించి ఆటపాటలతో దాండియా న ృత్యాలతో బతుకమ్మలను (గౌరమ్మ) లను గంగమ్మ ఒడికి తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి గంగలో నిమజ్జనం చేసి సంబరాలు జరుపుకున్నారు.



## మెడికల్ కళాశాల భూ బాధితుల చెక్కుల అవకతవకలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**కొడంగల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :**



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో నీ కాడ కార్యాలయంలో కొడంగల్ మున్సిపాలిటీ అభివ ృద్ధి ప్రణాళిక సిద్ధం చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ను కలిసిన అప్పాయిపల్లి మెడికల్ కళాశాల కు భూమి ఇచ్చిన బాధితులు తమ కోడును తెలుపుతూ తమకు సరైన నష్టపరిహారం రాకపోవడంతో సరైన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయవలసిందిగా కోరుతూ భూమి ఇచ్చిన వారికి చెక్కుల పంపిణీలో అవకతవకలు జరిగాయని అర్హులకు అన్యాయం జరిగిందని తమ సమస్యను కలెక్టర్ వద్దకు తీసుకుపోగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని త్వరలోనే మీ సమస్యను పరిష్కరించి భూమి ఇచ్చిన అర్హులందరికీ న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలియజేశారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 07 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చేవ్వ రమేష్ వాళ్ళ అమ్మ చేవ్వ రాములమ్మ అనారోగ్యంతో శనివారం మరణించడం జరిగింది.ఇట్టి విషయం స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి తెలపడంతో తాను శనివారం అందుబాటులో లేకపోవడంతో సోమవారం రోజు మహేష్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్,పిరంపల్లి రాజు,మఠం రాజశేఖర్,శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు పాల నర్సిములు,పెంటయ్య,రాములు,క ృష?య్య,చౌడాపూర్ మండల సోషల్ మీడియా ఇంచార్జి పరిగి అశోక్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు,దాసు,శ్రీను,ప్రభు,ఆంజ నేయులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి



**అడ్డాకుల, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి తల్లి పెంటమ్మ, ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం మ ృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమములో సింగిల్ విండో అధ్యక్షులు మద్దూరి జితేందర్ రెడ్డి, పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, అడ్డాకుల మాజీ ఎంపిటీసీ రంగన్న గౌడ్, నాయకులు క ృష?రెడ్డి, భాస్కర్ రెడ్డి, బలీదుపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07( ప్రజా జ్యోతి):**

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )సుదీర్ తో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (115) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న



దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.

# కానరాని నీటిపారుదల శాఖ కార్యాలయం!

**కొడంగల్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ నియోజకవర్గ కేంద్రం లోని నీటిపారుదల శాఖ కార్యాలయం కనపడుటలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నీటిపారుదల శాఖ కార్యాలయం అప్పటి ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గంలోని 6 మండలాలు బొమ్రాస్పేట్ , కొడంగల్ , కోస్గి, దౌల్తాబాద్ , మద్దూర్, దామరగిద్ద ఆరు మండలాలలో చెరువులు, కుంటలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ చెరువులు కుంటల కింద ఉన్న ఆయకట్టు రైతులకు వెన్నుదన్నుగా ఉండి చెరువులలో కుంటలలో నీటి నిల్వ సామర్థ్యం కొరకు ఎన్నో పనులు చేయడంతో అప్పుడున్న నాయకులు, ప్రభుత్వ అధికారుల చొరవతో కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోనే సబ్ డివిజన్ ఏర్పాటు చేయడంతో వెలుగు వెలిగిందని ప్రస్తుతం కార్యాలయం కానరాకుండా పోయిందని ఇక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం నీటిపారుదల శాఖ కార్యాలయం ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో వెనక భాగంలోని భవనం పై అంతస్తులో కార్యాలయం ఏర్పాటు చేయడంతో ప్రజలకు కానరాకుండా పోయిందని చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై నీటిపారుదల శాఖ డి ఈ కిరణ్ కుమార్ ని సంప్రదించగా గతంలో ప్రభుత్వం నీటిపారుదల శాఖకు పక్కా భవనాన్ని కేటాయించిందని. దాదాపు 60 70 సంవత్సరాల క్రితం కట్టిన భవనమని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు కూల్చివేయడం జరిగిందని ప్రభుత్వ భూమి కావడంతో దానిని పురపాలక సంఘానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తొందరలో ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తామన్నారని అందులో



నీటిపారుదల శాఖకు ఒక భవనం కేటాయిస్తారని అప్పటివరకు ఇక్కడే ఉండాల్సిందేనని తెలియజేశారు. అదే సందర్భంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వే దాదాపుగా పూర్తిగా వస్తోందని పనులు కూడా తొందరలోనే ప్రారంభమవుతాయని తమ శాఖలో నాలుగు పోస్టులు ఖాళీలు ఉండడంతో ప్రభుత్వం ముగ్గురిని అపాయింట్ చేశారని చెరువు తూముల మైనర్ పనులు చేపడుతున్నామని మిగతా పనులకు ఎస్టిమేషన్ తయారు చేసి ప్రభుత్వంకు పంపుచున్నామని తమ శాఖ పరిధిలోని పనులన్నింటినీ పూర్తి చేసి పర్యవేక్షిస్తామని తెలియజేశారు.

# ఫార్మా కంపెనీ కు వ్యతిరేకంగా 9వ తేదీన పాదయాత్ర

**–మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి**

**బొంరాస్ పేట్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**

కొడంగల్ నియోజకవర్గం దుద్యాలు మండలం గౌరారంలో పత్రిక విలేకర్ సమావేశంలో మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల్లో సీఎం అవుతానని చెప్పి, కొడంగల్ కి అనేక అభివ ృద్ధి చేస్తానని చెప్పి ప్రజలను మభ్యపెట్టి గెలవడం జరిగింది అన్నారు, మరియు అదే విధంగా కొడంగల్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయిన తర్వాత కొడంగల్ నియోజకవర్గం లో ఫార్మా కంపెనీ తెచ్చి , ఇక్కడ రైతులను బెదిరించి భూమిని తీసుకోవడం ఎంతవరకు న్యాయం, ఫార్మా కంపెనీ తెచ్చి ఇక్కడ ఉన్న రైతుల నోట్లో మట్టి కొడుతున్నాడు, దీనిని వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 9వ తేదీన నిర్వహించే పాదయాత్రను ఇందులో ముఖ్య నాయకులు మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ , మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి పాల్గొంటారు, ఈ పాదయాత్ర ఫార్మా కంపెనీ రైతులు వ్యతిరేకంగా, మరియు రైతులకు రుణమాఫీ, కండిషన్ లేకుండా రుణమాఫీ చేయాలి, పాదయాత్రలను నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని కోరారు, బుధవారం రోజు పోలేపల్లి ఎల్లమ్మ దేవత దేవాలయం దగ్గర నుండి ఉదయం 7:00 గంటలకు ఫార్మా కంపెనీ వ్యతిరేకంగా పాదయాత్ర ప్రారంభం, మధ్యాహ్నం దుద్యాల ఎమ్మార్వో ఆఫీస్ వరకు



పాదయాత్ర ఉంటుందని అన్నారు మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి, ఇందులో హకీంపేట్,పోలేపల్లి ,లగచర్ల , ఈర్లపల్లి ,పులిచెర్లకుంటతండా , రోటిబండ తండా , ఈర్లపల్లి తండా గ్రామాలకు సంబంధించిన ఫార్మా బాధితులు రైతులు, గ్రామ వాసులు,తండా వాసులు, తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు , రైతులు పెద్ద మొత్తంలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేకంగా పోరాట సమితి నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల నాయకులు చాంద్ పాషా, మహేందర్ రెడ్డి ,కోట్ల యాదగిరి, దౌల్తాబాద్ ఎక్స్ జెడ్పిటిసి మైపాల్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వీధిలైట్లు ఏర్పాట్లు చేయడంలో విఫలమైన మున్సిపల్ అధికార పక్షం

**– ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ 30వ వార్డు కాలనీవాసులు**

**వనపర్తి టౌన్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**

గత ఆరు నెలల నుండి పట్టణంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడంలో మున్సిపల్ కౌన్సిల్ ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 30 వార్డ్ కౌన్సిలర్ వాకిటి శ్రీధర్, కాలనీ వాసులతో కలిసి సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ అధికార పక్షం ప్రజల సమస్యలను తీర్చడంలో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో ద ృష్టి పెట్టడం లేదని కనీసం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్పందించి అధికారుల చేత ప్రజా సమస్యలు తీర్చే విధంగా క ృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఆరు నెలల నుండి వనపర్తి మున్సిపాలిటీలో ఒక్క ట్యూబ్ లైట్ కూడా కొనలేని పరిస్థితి ఏర్పడిందని వీధిలైట్లు లేక పాముల బెదరతతో వీధి కుక్కల బెదరతతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారు ప్రభుత్వ ద ృష్టికి తెచ్చారు. న్యూ టౌన్ కాలనీలో వీధిలైట్లు లేక రాత్రి పూట ఆకతాయిలా వికృత చేష్టలకు ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం 42వ బ్లాకు లోని 30వ వార్డు గల న్యూ టౌన్ కాలనీలో సుమారు 12 ఎకరాల విస్తీర?ంలో 40 ఫీట్ల రోడ్ల వెడల్పుతో వెంచర్లు వేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఆ రోడ్లపై వీధి దీపాలు లేక రాత్రిపూట యువత మత్తు పానీయాలు, గంజాయి సేవిస్తూ ప్రయాణికులకు భయభ్రాంతులను గురి చేస్తున్న సందర్భలో వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, 30వ వార్డు కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులందరూ కలిసి అడిషనల్ కలెక్టర్ కు ప్రజావాణిలో కనీసం వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశాలిస్తూ రాత్రి వేళల్లో పోలీసుల నిఘా కూడా పెంచాలని ఎస్పీకి కూడా ఆ లెటర్ ను ఫార్వర్డ్ చేయడం జరిగిందనీ వారు తెలిపారు.



# ఈనెల 9వ తేదిన ఛలో కలెక్టరేట్ గద్వాల్

**–అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి**

**గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 07:**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేటిదొడ్డి మండల కేంద్రంలో డా,బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్,కే టిదొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ కేటిదొడ్డి మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరు గద్వాలుకు తరలిరావాలి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక ృష? మాదిగ ఆదేశానుసారం గద్వాల డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం దగ్గరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వాలి. ఎమ్మార్పీఎస్ కేటిదొడ్డి మండల ఇంచార్జి జంబయ్యమాట్లాడుతూ..ఆగస్ట్ 1 న సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం,రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారు.ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందని సుప్రీం కోర్టుస్పష్టంగా చెప్పింది తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు, అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతామని,ప్రస్తుత నోటిఫికేషన్లకు కూడా వాటిని వర్తింప చేస్తామని అవసరం అయితే ఆర్డినెన్సుతీసుకువస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణను నేటికీ అమలులోకి తీసుకురాలేదు,రేవంత్ రెడ్డి మీద చాలా నమ్మకం పెట్టుకున్నాం.ఆయన మాటను బలంగా విశ్వసించాం.గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకుడిగా,సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి అమలు చేస్తానని అసెంబ్లీలో మాట ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఎదురు చూశాం.ఆగష్టు 22 వ తేదిన ముఖ్యమంత్రి ని దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలోకలిశాం.త్వరగా ఎస్సీవర్గీకరణ అమలులోకి తేవాలని అప్పటి వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని కోరడం జరిగింది.ఒక కమిటీ వేసి పంజాబ్ తమిళనాడులో అధ్యయనం చేసి రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు వస్తామని చెప్పారు.రెండు నెలలుగా వేచి చూశాం.ఇప్పటికీ ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురాలేదు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ లేకుండా 11062 ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడు. ఇది మాదిగ జాతిని నమ్మించి మోసం చేయడం కాదా.మా మాదిగ మంత్రి దామోదర రాజనర్సింహని పక్కనే పెట్టుకొని డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను భ్రమల్లో పెట్టి మోసం చేసినట్లే కదా. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారు, అందుకే ఈనెల 9 వ తేదిన నియామక పత్రాలు ఇస్తామన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయి.డీఎస్సీ ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ ఎందుకు అమలు చేయలేదు.సీఎం రేవంత్ రెడ్డి మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజు మాటలు విని మాదిగలకు అన్యాయం చేయాలని రేవంత్ చూస్తున్నారు. 11062 ఉద్యోగాల్లో ఎస్సీ ఉద్యోగాలు మాలలకు దోచి పెట్టేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యాడు.ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ జాప్యం కావడం వెనుక ఖర్గే,కొప్పుల రాజు భట్టి మాల ఎమ్మెల్యేల ఒత్తిడి రేవంత్ రెడ్డి మీద ఉన్నది.ఇంకా గ్రూప్ 1,2 తో పాటు మిగితా ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించారు.వాటిలో కూడా మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం డీఎస్సీ లో ఉన్న 11062 ఉద్యోగాల్లో సుమారు 1200 ఉద్యోగాలు మాదిగలకు రావాలి.కానీ మూడు నాలుగు వందలు కూడా వచ్చే పరిస్థితి లేదు.నీట్ ద్వారా మెడికల్ సీట్ల భర్తీ జరుగుతుంది అక్కడ కూడా మాకు తీవ్ర అన్యాయమే జరుగుతుంది.మేము రోడ్డుకెక్కే పరిస్థితి రాదని అనుకున్నాం.కానీ రేవంత్ రెడ్డి వల్లే రోడ్డు మీదకు రాబోతున్నం.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసీద్ తాయప్ప, ఇర్కిచేడు అధ్యక్షుడు లక్ష్మణ్,నందిన్నె అధ్యక్షుడు నర్సింహా, హన్మంతు,గోపి,మాషప్ప, శరణప్ప,రంగస్వామి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# హిందుకు లాప్ టాప్ అందించిన మంగళి యాదగిరి



**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**

కాలోజీ యూనివర్సిటీలో చేవెళ్ల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కందాడ సాయన్న కుమార్తె హిందు ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా సోమవారం రచ్చబండ దుర్గామాత సన్నిధి వద్ద గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి సన్మానించారు. అనంతరం హిందుకు లాప్ టాప్ ను అందించారు. ఎంబిబిఎస్ లో ఫ్రీ సీట్ సాధించడం గ్రామానికి గర్వకారణం అన్నారు. హిందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దసరా పండుగకు సొంతుళ్ళకు వెళ్లేవారికి వనస్థలిపురం పోలీసుల సూచనలు



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)**

దసరా పండక్కి సొంతులకు వెళ్లే ప్రజలకు వనస్థలిపురం పోలీసులు పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండగకు ఊరెళ్లే ప్రజలు పోలీసు సూచనలు పాటించాలని కోరుతూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వద్ద ప్రచార ఆటోను సోమవారం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఊరికి వెళ్లే సమయంలో ప్రజలు విలైనంతవరకు విలువైన వస్తువులు నగలు, నగదును ఇంట్లో పెట్టకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. సెంట్రల్ లాక్ చేసిన ఇంటికి బయటి నుంచి గొళ్ళం పెట్టవద్దని,బయట గేటుకు లోపలి నుంచి తాళం వేయాలని,ఇంటి గడప ముందు చెప్పులు ఉంచాలన్నారు. అదేవిధంగా ఇంటి ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని, ఊరికి వెళ్లే సమయంలో ఇంటి పక్కన వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి దొంగతనాలను నివారించాలని ఆయన కోరారు. కాలనీలో అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండి తక్షణమే పోలీసులకు సమాచారం అందించి దొంగతనాలను అరికట్టడానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏడుకొండలు, అనిల్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**-నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అర్జీదారుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలుతీసుకోవాలని సూచించారు.ప్రజల సమస్యల పై అధికారులు స్పందించి అర్జీదారుల సమస్య పై సమాధానం అందజేయాలన్నారు. నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల పరిష్కారానికి 110 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ లు యూసుఫ్ అలీ, మునిరుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వార భాదితులకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**- పోలీసు ప్రజావాణిలో 17 ఫిర్యాదులు**




**వనపర్తి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**

ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 17 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 17 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదులలో 9 భూతగాదాలు, 1 కుటుంబ తగదాలు, 7 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# తెలంగాణ కుటుంబ సర్వే వనపర్తి పైలెట్ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి

**- సేకరించిన వివరాలు ఆన్లైన్ లో జాగ్రతగా నమోదు చేయాలనీ ఆదేశం**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)**




పైలెట్ ప్రాజెక్టు గా తీసుకున్న తెలంగాణ కుటుంబ సర్వే వివరాలు ఆన్లైన్ లో జాగ్రతగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో కుటుంబ సర్వే బ ృంద సభ్యులతో సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా వనపర్తి మున్సిపాలిటీ లోని 10 వ వార్డు, మండలములోని అంజనగిరి గ్రామాల సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. అంజనగిరి లో 223 కుటుంబాలు, మున్సిపాలిటీ లోని 10 వ వార్డులో 771 కుటుంబాలు సర్వే పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్పందించిన కలెక్టర్ సేకరించిన వివరాలు ఆన్లైన్ లో జాగ్రతగా నమోదు చేయాలని, ఫోటోలు ఎవరికి వారివి జాగ్రత్తగా నమోదు చెయ్యాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలు నమోదు చేశాక ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర? చందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సింహా వాహనసేవ



**-4వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పరుశు రామవతారంలో భక్తులకు దర్శనం**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**



నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 59వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందరరేగా మాడవీధులలో శ్రీనివాసుని సింహవాహనంపై బ్రాహ్మణులు భక్తులు వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో 5వ రోజు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు భక్తులకు పరుశురామవతారంలో దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందరరేగా ఆలయ అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి తులసి అర్చనతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుంటున్నారు. సాయంత్రం 6:30 నిమిషాలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రాహ్మణులు,మహిళలు, భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య సింహవాహన సేవ వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయంలోకి తీసుకువెళ్లి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వామివారికి అష్టవాదన సేవ బ్రాహ్మణ మహిళలచే సంగీత సేవ తోపాటు చిన్నారులచి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి గీతాలపై న ృత్య సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి క ృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కావలసిన మౌలిక వసతులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి అక్టోబర్ 7( ప్రజా జ్యోతి):**



లబ్ధిదారులకు అందించే విధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కావలసిన మౌలిక వసతులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో పూర్తి అయిన 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెండు పడకల గదులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్ల పరిసరాలను పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పంపిణీకి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మిషన్ భగీరథ, విద్యుత్తు సరఫరా, డ్రైనేజీ, రోడ్లు తదితర అవసరాలను పూర్తిచేయాలనిఅధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను, కల్వకుర్తి మున్సిపల్ అధికారులు కల్వకుర్తి తాహసిల్దార్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టూరిజం హబ్ గా మార్చడానికి కృషి



- ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా
-ఫారెస్ట్ శాఖ, దేవా దయా శాఖ మంత్రి కొండా సురేఖ

నాగర్ కర్నూల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లమల్ల ప్రాంతంలో విస్తారంగా వ్యాపించి ఉన్న అటవీ ప్రాంతంలో శైవ క్షేత్రాలు ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేస్తానని రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన ఉమామహేశ్వర నూతన చైర్మన్ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో చైర్మన్ మాధవ రెడ్డికి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయాలకు సేవ చేసే భాగ్యం దేవదాయ శాఖ మంత్రి రూపంలో తమకు వరించాయని మంత్రి పేర్కొన్నారు. నూతన పాలక మండి సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ప్రభుత్వాన్ని కట్టబెట్టారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకెళ్తుందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల లో డిటెక్షన్ పాలన కొనసాగిందని ఆమె విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొట్టే సంస్కృతిని వీడనాడాలని మంత్రి ఈత బోధ పలికారు. ఈ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ? మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 16 పర్యాటక స్థానాలు ఉన్నాయని తద్వారా ఈ ప్రాంతాన్ని నిధులు వెచ్చించి టూరిజం హబ్బుగా మార్చాలని మంత్రిని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. ఏ





ఉమామహేశ్వర క్షేత్రంలో రోప్ కార్ వే నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని వంశీకృష్ణ? మంత్రిని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పర్యటనలో భాగంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఉమామహేశ్వర క్షేత్రంలో మంత్రికి పూర?కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. మంత్రి ఆలయాళంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, చైర్మన్లు ఈవో శ్రీనివాసరావు దేవదాయ శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులతో పాటు ముఖ్య మంత్రి కార్యాలయ ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా మంత్రి ప్రజావాణి ఫిర్యాదులు వస్తున్నాయని వాటన్నింటినీ సకాలంలో పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. రెవెన్యూ లో అత్యధికంగా పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను వేసుకొని రావాలి. జిల్లాలోని చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించి రావాలని అధికారులను సూచించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చర్యలు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):

పెద్దమందడి మండలం ముందరితండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు తండావాసులు బతుకమ్మతో డీజే శబ్దాల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. తండాలోని ప్రధాన కూడలి నుంచి గ్రామపంచాయతీ వరకు ఊరేగింపు చేపట్టారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంతో పాటు సీసీటీవీ కెమెరాలను వలయాధికారి సిఐ రాంబాబు పెద్దమందడి, ఖిల్లా ఘణపురం ఎస్సై లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు




చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొదటినుంచి తనతో పాటు రాజకీయంగా ప్రయాణం చేసి తాను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు పూర్తి స్థాయిలో సహకరించిన ముందరి తండా గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తండా వాసులకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రాయితీ సిలిండర్లు ఉచిత విద్యుత్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష?రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్ జయంతి శంకర్, చీకరు చెట్టు తండా గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష?, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి రమేష్ గౌడ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, గట్టు యాదవ్, సుదర్శన్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సక్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ

అచ్చంపేట అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):



అచ్చంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలో అమలు కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ కి సంబంధించిన ప్రొసీడింగ్ లను దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,స్థానిక శాసనసభ్యుడు వంశీకృష్ణ? లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కటి ప్రభుత్వం అమలు చేయడానికి కట్టుబడి ఉందని, ఇచ్చిన ప్రతి హామీని కూడాపరుస్తున్నామని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరియు రైతులకు రుణమాఫీ వంటి అనేక హామీలను కూడా అమలుపరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ఉమామహేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్, రఘు, అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్, మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, ఆర్డీవో మాధవి, సీనియర్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ

**-మంత్రికి ఘనంగా సన్మానించిన పద్మశాలీలు**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అచ్చంపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా అటవీ శాఖ దేవాదాయ శాఖ మంత్రి అచ్చంపేట కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో సోమవారం దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా ఆలయంలో సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం పద్మశాలీలు నూలు మాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి చీర గాజులు, పసుపు కుంకుమ మంత్రి కొండా సురేఖకు అందజేశారు. తదనంతరం మహిళలతో కలిసి మంత్రి బతుకమ్మ పాటలు పాడి ఆలయంలో మహిళలందరికీ ఉత్సాహపరిచారు. అంతకుముందు పద్మశాలి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ ఆలయ ప్రాంగణం వద్ద మంత్రి కొండా సురేఖకు బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోటా కిషోర్ వనం పర్వతాలు ,పులిజాల శ్రీనివాసులు, దాసు పత్రి శకుంతల, ధనరాజ్ ,రాములు, గీత, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మరియు వనపర్తి పోలీసులు సంయుక్త దాడి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 7:**

జోగులమ్మ గద్వాల జిల్లా జిల్లా సరిహద్దుల్లో పేకాట స్థావరంపై ఉక్కు పాదం మోపిన ఎస్పి15 మంది,అజోగుళాంబ గద్వాల్ జిల్లా సరిహద్దులో బీచుపల్లి కృష?నది అవతలి వైపు రంగాపూర్ శివారులోని ఒక గోదాం లో పేకాట శిబిర0నిర్వహిస్తున్నట్లు పూర్తి సమాచారంతో జిల్లా పోలీస్ లకు గద్వాల్ జిల్లా ఎస్పీటి,శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్ రెడ్డి.ఆద్వర్యంలో ఇటిక్యాల ఎస్సై వెంకటేష్,ఎస్బి సిబ్బంది, మరియు వనపర్తి పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడి నిర్వహించి15మంది నీ అరెస్టుచేసి వారి నుండి డబ్బులు స్వాధీనం చేసుకున్న లెక్క 6,35,600/-రూపాయాల నగదు,4 కార్లు,4బైక్ లు మరియు15 మొబైల్స్ పోన్ లు స్వాధీనం చేసుకొని పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో కేసునమోదుచేయించడం జరిగింది.కేసు నమోదు అయిన వారి వివరాలు1.పల్లె వెంకటయ్య గూడెం దొడ్డి,ధరూర్ 2.దౌలు-దౌథర్ పల్లి, గద్వాల్3.గుంజ పల్లి వీరేష్,మట్టి పేట రాయచూర్ 4.ఆంజనేయులు, పారుచర్ల,ధరూర్ 5.అశోక్-గద్వాల్ 6.ఉప్పరి గోపాల్ ఎర్రవల్లి 7.మద్దిలేటి,కొండేర్ ఎర్రవల్లి. 8.జలీల్ భాషా రాయచూర్ 9.పాడ రామిరెడ్డి ఎర్రవల్లి 10.సత్య స్వరూఫ్ గద్వాల్ 11.కుర్వవీరన్నకొండేరు,ఎర్రవల్లి12.కృష?య్యరంగాపురం,పెబ్బేరు13. వెంకటన్న,కొండేరు, ఎర్రవల్లి. 14.నాగి రెడ్డి,చెలిమిల్ల, పెబ్బేరు. 15.నరసింహ రెడ్డి పెద్దొడ్డి,మల్దకాల్.

# ఇందిరమ్మ రాజ్యం తోనే మార్పు సాధ్యమవుతుంది







**-ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రభుత్వం**

**-రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-కల్వకుర్తినియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాను**

**-స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**-దసరా కానుకగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళు ౖఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 4000 ఇందిరమ్మ ఇండ్లు**

**కల్వకుర్తి అక్టోబర్ 7( ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజంతోనే మార్పు సాధ్యమవుతుందని ఇది ప్రజల ప్రభుత్వం ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని వెల్దండ, కల్వకుర్తి మున్సిపాలిటీ తో పాటు సిల్లారుపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి రాష్ట్ర రెవిన్యూ సమాచారం గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలోనే అత్యాధునిక వసతులతో ఆర్డిఓ ఆఫీసును నిర్మించి,ప్రారంభిస్తామని, ఇందిరమ్మ రాజ్యం తోనే మార్పు సాధ్యం అవుతుందని, .నిరుద్యో గులకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు వ్యూహాత్మకంగా పథకాలు అమలు చేస్తామని, తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, ఇప్పటికే ఐదు గ్యారెంటీలను పూర్తి చేశామని త్వరలో మిగిలినవి చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని, రైతు రుణమాఫీ కి అవసరమైన 31 వేల కోట్లో పాటు ఆదనంగా 500 కోట్లు ఇవ్వడానికైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ధరణి స్థానంలో బలమైన 2024 ఆర్ ఓ ఆర్ చట్టం తీసుకురాబోతున్నామని ప్రతి కుటుంబానికి డిజిటల్ గుర్తింపు కార్డులను ఇచ్చి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందెందుకు ఈ కార్డులు ఉపయోగ పడేవిధంగా ఉంటాయని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను అందించబోతున్నామని విడతలవారీగా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువకులకు ఇప్పటికే పలు నోటిఫికేషన్లు విడుదల చేశామని,భవిష్యత్తులో కూడా విడుదల చేస్తూనే ఉంటాం అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుందని, ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలకు మేలు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, నిరుద్యోగ యువతకి ఇప్పటికే 61,000 ఉద్యోగాలు ఇచ్చామని, భవిష్యత్తులో కూడా పలు రకాల నోటిఫికేషన్లు విడుదల చేస్తూనే ఉంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కల్వకుర్తిలో 44 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు రెవిన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి తెలిపారు. వేలాది మంది విద్యార్థులతో అత్యధిక తరగతి గదులతో విశాల వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నెలకొల్పబోతున్నామని, తెలిపారు. ఇప్పటివరకు 18,000 కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి విడుదల చేయడం జరిగిందని, త్వరలోనే 13 వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి ప్రభుత్వం చెల్లిస్తుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందు ఉంటుందని, ఇది పేదల ప్రభుత్వమని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 4000 చొప్పున ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు అదే విధంగా ప్రతి సంవత్సరం ఇల్లు లేని పేద ప్రజలందరికీ ఇండ్లను కట్టించే బాధ్యత ఈ ప్రభుత్వాని దేనని మంత్రి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఒక మంచి నాయకున్ని ఎన్నుకున్నారని, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడే వ్యక్తిని ఎన్నుకోవడం ఈ ప్రజల అదృష్టమని మంత్రి అన్నారు. అంతకుముందు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.... సోమవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి చేతులమీదుగా కల్వకుర్తి నియోజకవర్గంలో 44 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని , ఇది కల్వకుర్తి ప్రజలకు ఎంతో ఆనందాన్నిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కల్వకుర్తి పట్టణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్డీవో కార్యాలయాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే మంత్రికి దృష్టికి విన్నవించుకున్నారు. కల్వకుర్తి పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ నుండి విశ్రాంతిభవనాన్ని నిర్మించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్స్ బాలు నాయక్, సూర్య ప్రకాష్ రావు, ఎజాజ్, నూనె యాదమ్మ,మధు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దాం

**-నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్:**
నిజాంపేట్ మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామం లో డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని సోమవారం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆవిష్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త, అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతగానో క ృషి చేశాడు అన్నారు . స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పని చేశారు అన్నారు.సామాజిక రాజకీయ హక్కుల భారతదేశ రాజ్యాంగం వ్యవస్థాపన కోసం క ృషిచేసిన నాయకుడు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి,లింగా రెడ్డి మాజీ ఎంపిటిసి, శివ రాథోడ్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, రాధా కిషన్ సెట్, రఘుపతి రెడ్డి, మరియు శాఖపూర్ గ్రామ నాయకులు మరియు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై వెంకట్ రెడ్డి

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు**
**-పేకాట ఆడిన, ఆడించిన వ్యక్తులపై కేసు నమోదు**
**-బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త**



**సిర్గాపూర్ అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్థ వద్ద సోమవారం సిబ్బందితో కలసి ఎస్సై వెంకట్ రెడ్డి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపిన నల్గురి పై డిడి కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో, మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టు బడిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, పేకాట ఆడినా, ఆడించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ మచ్చేందర్, సీతారాం, సిబ్బంది ఉన్నారు.

# డిజిటల్ సర్వే పక్కగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )**
మెదక్ మున్సిపల్ పరిధిలోని 20 వర్డ్ లో క్షేత్ర స్థాయిలో సర్వే తీరునూ పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లడుతూ.. కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబముతో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బ ృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బ ృందాలుగా విడిపోయి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి తహసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సర్వే బ ృందాలు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ ఆటో స్టిక్కర్స్ అందించిన్న జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 7**
మండల పరిధిలోని వెంకట్రావపేట్ ఆటో యూనియన్ కార్మికులకు సీఐటీయూ స్టిక్కర్లు సోమవారం వెంకట్రావపేట చౌరస్థలో అందించడం జరిగింది. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ సీఐటీయూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ వెనంటే ఉంటుందని గుర్తుచేశారు. సీఐటీయూ లో ఆటో యూనియన్ రిజిస్టేషన్ చెప్పించన తర్వాత రోడ్లు యూనియన్ ఆధ్వర్యంలో పుద్చడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిషత్తు లో మరిన్ని సేవా కార్యక్రమలు చేయాలనీ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అశోక్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# పేటలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ ఆటలాడిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్07:**
నారాయణపేట మున్సిపాలిటి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా జరిగాయి.స్థానిక బారం బావి వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, ట్రైనీ కలెక్టర్ గరిమా నరులా ముఖ్య అతిథులుగా హాజరై అక్కడి బంతిపూల బతుకమ్మ కు ప్రత్యేక పూజలు చేసి అందరికీ బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారిగా నారాయణపేటలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలాడటం సంతోషంగా ఉందని కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ట్రైనీ కలెక్టర్ బతుకమ్మ ఆటలాడారు. కలెక్టర్, ఎమ్మెల్యే మహిళలను ఉత్సాహ పరుస్తూ వారి అడుగులో అడిగేసి బతుకమ్మ పాటలకు చూడముచ్చటగా ఆటలాడారు.అందరితో కలిసి వారు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందే అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్లు సరితా, వరలక్ష్మి, నారాయణమ్మ, మున్సిపల్ ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు, పట్టణానికి చెందిన యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాయతి ఆశాదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి అక్టోబర్ 7( ప్రజా జ్యోతి):**
యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి జన్మదిన సందరరేగా సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల, ముకురాల జూపల్లి, తాండ్ర, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుఘనంగా ఆశాదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు అనంతరం పట్టణంలోని అనాధాశ్రమంలో పండ్లు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్చల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, శశి రెడ్డి,సుధాకర్ రెడ్డి,తోటపల్లి అనిల్, మేకల పాండు, పల్స జంగయ్య గౌడ్, దున్న రవి, రామానుజన్, ఆదిరాల యాదయ్య, పల్స ఆనంద్ గౌడ్, యువజన నాయకులు ప్రేమ్ కుమార్, శశి, సందీప్, మేకల స్వామి,సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య**



కొల్చారం (ప్రజాజ్యోతి )



అక్టోబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వడ్డెరలను బీసీ ఏ నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో కలపాలన్నారు. ప్రత్యేక వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జనాభా నిష్పత్తిన నిధులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య, జగన్, రాములు, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జెరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకగా నూతన దుస్తుల పంపిణీ

**- రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్**



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జి.పి పారిశుద్ధ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు దసరా కానుకగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ సోమవారం నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని తమ సొంత నిధుల నుండి పారిశుద్ధ కార్మికులందరికీ పండగ కానుకగా దుస్తులను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్,సురేందర్ గౌడ్,శేఖర్ గౌడ్,నర్సింలు,రాజేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్కంద మాత అవతారంగా దుర్గామాత

**-కుంకుమార్చన, కన్య పూజ, అన్నదాన కార్యక్రమం....**

అల్లాదుర్గం అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని శీలం కోట దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఐదవ రోజు స్కంద మాత అమ్మవారి గా అలంకరించడం జరిగిందని శీలాంకోట పురోహితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం స్కంద మాత అవతారంగా దుర్గామాతను అలంకరించడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మాతాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాత వద్ద కుంకుమార్చన, కన్నె పూజ, సవాసిని పూజ నిర్వహించి నా అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్కంద దేవి అవతారం గా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభను అల్లాదుర్గంలో సంతరించుకుంది. దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వాహకులు దుర్గామాత నవరాత్రుల దీక్షలు తీసుకొని ఉదయము ,సంధ్య వేళలో పూజలు నిర్వహించి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని మనసూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.



# మంత్రి కి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్





మెదక్ ( ప్రజాజ్యోతి )

ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర అటవీశాఖ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పి మహేందర్ పుష్పగుచ్చాలతో సోమవారం నాడు ఘనంగా స్వాగతం పలికారు. మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలలో పాల్గొనడానికి మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో హెలిపాడు వద్ద ఆదివారం రాత్రి చాప్టర్ ద్వారా మెదక్ చేరుకున్న రాష్ట్ర అటవీశాఖ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పి మహేందర్ పుష్పగుచ్చము అందజేసి స్వాగతం పలికారు.

# పేద రైతు కుటుంబాల్లో మెరిసిన విద్యా కుసుమాలు

కంగ్టి, అక్టోబర్ 7(ప్రజాజ్యోతి)








సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో ఇటీవల ముగ్గురు విద్యార్థులు ఎం బీ బీ ఎస్ కోర్స్ లో సీట్లు పొందారు. కంగ్టి గ్రామానికి చెందిన సిర్మా అఖిల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సీట్ సాధించగా, తుర్కవడగామ కు చెందిన గులే ప్రవీణ్ మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందారు. తడ్కల్ ఎడ్ల రేగడి తండా కు చెందిన జీవన్ సింగ్ కు నల్గొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ముగ్గురు విద్యార్థులు పేద రైతు కుటుంబాలకు చెందినవారు కావడం విశేషం. మారుమూల ప్రాంతానికి చెందిన రైతు కుటుంబాల నుంచి వైద్యులుగా శిక్షణ పొందడానికి అర్హత సాధించడంతోపాటు ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు పొందడంతో కుటుంబీకులతోపాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ప్రైవేటు కాలేజీల్లో ఫీజులు చెల్లించలేని కుటుంబంలో విద్యా కుసుమాలు ఎదగడంతో వారి పంట పండిందని అంతటా హర్షం వ్యక్తం అవుతుంది.

# స్కంద మాత అవతారంలో దుర్గామాత





**–శ్రీ దుర్గాభవాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోలాటం,బతుకమ్మ సంబరాలు**

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 07

శివ్వంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగ ఉత్సవ కమిటీ సభ్యులు శివంపేట గ్రామ అక్క చెల్లెళ్లకు దాండియా,కోలాటం,బతుకమ్మ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వయసుతో సంబంధం లేకుండా అందరూ ఉత్సవంగా పాలుపంచుకున్నారు.అంతకుముందు దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గా మాతకు శివ్వంపేట గ్రామ పురోహితులు శాస్తుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.స్కంద మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత,ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాతా ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలి



**–ఎమ్మెల్యే సునీతా రెడ్డి**

కొల్చారం ప్రజా జ్యోతి అక్టోబర్ 7, :

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరుకున్నారు.ఆదివారం రోజున పోతంశెట్టి పల్లి, వెంకటాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద మాతను దర్శించుకున్నారు.మండల కేంద్రంలో వీరభద్ర, శివాలయం దేవాలయల వద్ద ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయ కొట్టి అన్నదాన వితరణ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలన్నారు. సమ ృద్ధిగా పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు.అనంతరం కొల్చారం గ్రామ పొలిమేరలోని కోతుల చెరువు కట్టపై ఇరువైపులా ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ దీపాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం, కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సారా రామాగౌడ్, సత్యం గౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్,డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రాసెనారెడ్డి ,యువత అధ్యక్షులు సంతోష్ రావు, రాజగౌడ్, సంఘమేశ్వర్, నాగేందర్, రాజిరెడ్డి, జిల్లా నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, దుర్గాప్రసాద్ గౌడ్,వేమారెడ్డి, ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ సాయిని సిద్దిరాములు, సాయిబాబాగౌడ్, రంగారెడ్డి, ప్రవీణ్, కొమ్ముల యాదగౌడ్, సాయిని రాజేష్, దుర్గేష్,మనోహర్ ఆనంద్,చిన్న రాములు,భాస్కర్,కిష్టయ్య, కార్యక్రమంలో అధ్యక్షులు వై భాగేష్, ఉపాధ్యక్షులు వై వినోద్, క్యాషియర్ కే గోపి, రవితేజ, వై అశోక్, వై ప్రవీణ్ మధు,రాజేందర్ కొరంపల్లి గోపి, గౌతం, డి . ప్రసాద్, ప్రసాద్, ఉదయ్ , ప్రశాంత్, నాగరాజు శ్రీను, గోవర్ధన్, నాని, ప్రవీణ్ లోకేష్, రామ్, ప్రశాంత్, లక్ష్మణ్ , రాజు, అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగిన పథ సంచాలన్ సాయం చేయకులు

చేగుంట అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి )

మన జిల్లా, చేగుంట మండలంలో నేడు పథ సంచాలను ఘనంగా నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగిన స్వయం సేవకులు చేగుంట లో చేగుంట ఖండాలో భాగమైన శంకరంపేట్ ఆర్ చేగుంట మండలల స్వయం సేవకులు దసరా ఉత్సవంలో భాగంగా పథ సంచాలన్ నిర్వహించారు. ఎమ్మార్వో ఆఫీస్ ముందట సమావేశం నిర్వహించారు. బొల్లి నర్సిములు %=ూ% మెదక్ విభాగ్ సహ కార్యవాహక మాట్లాడుతూ హిందూ ధర్మము ఒక జీవన విధానమని, హిందువులందరూ మన బంధువులని,ప్రపంచానికి నాగరికత నేర్పిన దేశం భారతదేశం మనది అని, హిందూ ధర్మంపై అనేక శక్తులు దాడి చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టడానికి హిందువులందరూ ఐక్యమత్యంగా ఉండాలని వారు అన్నారు, ప్రపంచంలోనే అనేకమంది విద్యార్థులు మన దేశంలో ఉన్నటువంటి పురాతనమైన విశ్వవిద్యాలయాలైన నలంద తక్షశిలా అని,ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి ఒక స్వయంసేయకుడు కావాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట కండ సంచాలక్ యాదగిరి, ముఖ్య అతిథి రఘురామ శర్మ, ప్రధాన వక్త బొల్లి నరసింహులు గారు ( మెదక్ విభాగ సహకార్యవహా ) పాల్గొన్.





## పూజలు చేపట్టి..అన్నదానం నిర్వహించి



పాపన్నపేట,అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):

పాపన్నపేటలో యువసేన యూత్,గ్రామప్రజల సహకారంతో నీలాగైనీ దుర్గామాత మండపం ఉత్సవాలు పూజలు ఘనంగా జరుగుతున్నాయి.సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతగా గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ సహకారం అందించారు.గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు నవీన్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## మద్యానికి బానిసై..చికిత్స పొందుతూ

పాపన్నపేట,అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):



మనస్తాపంతో పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓవ్యక్తి మ ృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో సోమవారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు..గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్(66)గత రెండేళ్ల నుండి మద్యానికి బానిసగా మారి మద్యం మత్తులో కుటుంబీకులతో గొడవపడుతున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో మద్యం త్రాగి వచ్చాడు.మద్యం మత్తులో మళ్లీ గొడవ పడుతుండగా కుటుంబీకులు వద్దని నచ్చజెప్పారు.దీంతో మనస్తాపానికి గురైన విఠల్ అర్ధరాత్రి సమయంలో పురుగు మందు తాగి అవస్థ పడుతుండగా కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మ ృతి చెందాడు.కొడుకు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని

**– ప్రజల సమస్యల పరిష్కారమే దేహంగా పనిచేస్తున్న సిపిఐ పార్టీ**

నారాయణఖేడ్ అక్టోబర్ 7(ప్రాజాజ్యోతి)



నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిరంతరం స్పందిస్తూ ప్రజల సమస్యలే పరిష్కారం అనే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ పనిచేస్తున్నమని సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలన ప్రజలను గాలికి వదిలేసి ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గాలికి వదిలేసిన పరిస్థితి ఉందని అన్నారు ఇప్పటికే ప్రజలు అప్పటి ప్రభావం నుంచి కోలుకోలేక తట్టుమిట్టడుతున్న పరిస్థితి ఉంది ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన విధంగా కాకుండా ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు విద్య వైద్యం మెరుగుపరచాలని అన్నారు సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగుకు త్రాగు నీరు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి సిహెచ్ అశోక్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ నగర్ లో అమ్మవారిని దర్శించుకున్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కమిటీ హాల్ లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు చండీ దేవి అవతారంలో విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గా దేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన చండీ హెూమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ..లోక కంటకులైన రాక్షసులను సంహరించడానికి అమ్మవారు ధరించిన అవతారమే చండీ దేవీ అవతారమని అన్నారు.డివిజన్ లోని కాలనీలలో, బస్తీలలో అమ్మవారిని ప్రతిష్టించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు,మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, స్వరూప రాణి,బస్వలింగం,శివయ్య,వెంకటచారీ, శివరామ క ృష?,రాధా క ృష? మూర్తి,రమేష్, రామనాథ్,వాణి,దీప,వీణ,రాణి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డికి ఘన సన్మానం జ్ఞాపిక అందజేత



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి సోదరుడు యనమల తిరుపతి రెడ్డి తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరా?కర్ రెడ్డి మరియు మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ యమ్మ భాష భాస్కర్ రావు మొదలగువారు మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి రెడ్డి జ్ఞాపక ఫోటో ఫ్రేము ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రయోగాత్మక అనుభవం నైపుణ్యాలను పెంపొందిస్తుంది






**-గీతం కార్యశాలలో రాఫ్ట్ సంస్థ నిపుణులు**

**పటాన్ చెరు/అక్టోబర్07(ప్రజాజ్యోతి)**

విద్యను ప్రయోగత్మకంగా, స్వీయ అనుభవాన్ని పెంపొందించేలా నేర్చుకుంటే అది విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకు దోహదపడుతుందని, వారిని ఆయా రంగాలలో నిపుణులుగా తీర్చిదిద్దుతుందని రాఫ్ట్ సంస్థ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లయిడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 'చికిత్సలో ఔషధాలను వాడేటప్పుడు అంతర్ద%--%ష్టులు-భావోద్వేగాలు' అనే అంశంపై సోమవారం,మంగళవారం రెండు రోజుల కార్యాచరణ ఆధారిత వర్క్ షాపును ప్రారంభించారు. రాఫ్ట్ ప్రతినిధులు మానసిక శాస్త్ర విద్యార్థులను పది మందిని విద్యార్థులు ఒక జట్టుగా విభజించి, మానవ చిక్కులు, దయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్ తో గైడెడ్ ఇమేజరీ, భావ ప్రకటనా నైపుణ్యాలు, పాత్ర పోషణ, కౌన్సెలింగ్ లో సూక్ష్మ నైపుణ్యాలు, స్వీయ-ప్రతిబింబ చక్రం, ఆశ్చర్యకర అంశాలు వంటి కార్యకలాపాలలో వారిని నిమగ్నం చేశారు. ఇందులో పాల్గొనే వారికి ఆచరణాత్మక కౌన్సెలింగ్ నైపుణ్యాలను పెంపొందించడానికి, భావోద్వేగ ప్రతిబింబాన్ని మెరుగుపరచ డానికి, వ్యక్తుల మధ్య సంభాషణ కొనసాగించేలా దీనిని రూపొందించారు. మంగళవారం సాయంత్రం వరకు నిర్వహించనున్న ఈ కార్యశాలలో ప్రియమైన వ్యక్తికి, పెంపుడు జంతువుకు లేదా వారు కోల్పోయిన వ్యక్తికి లేఖ రాయడం ద్వారా, వారి భావోద్వేగ విడుదల ఎలా ఉంటుందో అనుభవపూర్వకంగా వివరించడంతో పాటు ఆచరణాత్మకంగా వివరిస్తారు. ఈ కార్యశాల వారిపై చూపిన ప్రభావాన్ని కూడా అంచనా వేస్తారు . మానసిక శాస్త్ర విద్యార్థులు ఈ కార్యశాలలో ఆసాంతం ఉత్సాహంగా, చురుకుగా పాల్గొని, చికిత్సా పద్ధతులపై విలువైన అంతర్ద-ష్టులను పొందుతున్నారు. ఈ వర్క్ షాపును మానసిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ దుర్గేష్ నందినీ, డాక్టర్ శ్రీ స్నిగ్ధ దిట్టకవి సమన్వయం చేస్తున్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి





**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**సంగారెడ్డి , అక్టోబర్ 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 55 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. జిల్లాకలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత పటిష్టంగా వ్యవహరించాల్సిన అవసరాన్నిస్పష్టంగా తెలియజేసారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి, సమయానికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను సమయానుకూలంగా పరిశీలించడంతో పాటు, సంబంధిత శాఖలకు తరలించి తక్షణమే పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని ఆమె పేర్కొన్నారు. శాఖలవారీగా పెండింగ్ లో వున్నవాటిని వెంటనే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్న ఆదేశించారు. ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించబడాలని, ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో సజావుగా క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 55 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖా 35 , మార్కు ఫెడ్ 2, సేర్వే ల్యాండ్ రికార్డు 2,పంచాయతీ %ఒ% పి టి విభాగం 2, పంచాయతీరాజ్ 1, డి ఆర్ డి ఓ 3, పురపాలక సంఘం 6, విద్యాశాఖ 1 ,ఎక్సైజ్ శాఖ 2, రవాణా శాఖ 1, అందాయని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఫ్రైడే డ్రైడే నిర్వహణ పాఠశాలలు ,వసతుగ ృహాలు క్రమంతప్పకుండా తనికీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు . ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరగా స్పందించి సత్వర పరిస్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాత పోచంపల్లి రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి



గీఎల్.బి నగర్ నియజకవర్గం

మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి సి ఆర్ ఐ డి ఏ మరయు జింకల పార్క్ నుండి ఉన్న పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధన చేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరయు స్థానికులతో కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ కు విచ్చేసిన సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి ఈటల స్వయంగా గోడను నిర్మించి మూసివేసిన పాత పోచంపల్లి రోడ్డు వద్దకు తీసుకువచ్చి చూపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తో మాట్లాడుతూ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతం నుండి ఉన్న రోడ్లను పునరుద్ధరణ చేస్తుంటే మీరు ఎందుకు ఆపుతున్నారని అధికారులను హెచ్చరించారు తెలిపారు. పాత పోచంపల్లి రోడ్డు కొరకు ఫారెస్ట్ మరయు సి ఆర్ ఐ డి ఏ అధికారులకు పాత రోడ్డు హద్దులను వివరించి వినతిపత్రం అందజేశామని అన్నారు, లోపల నుండి ఉన్న మైల్ రాయి మరియు రోడ్డు హద్దులను నిర్మించిన గోడ పైనుండి పర్యవేక్షించి వెంటనే ఈటెల సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి నుండి కూడా వివరాలు తెలుసుకుని ఇక్కడున్న సమస్యను వారికి వివరించి వెంటనే రోడ్డును పునర్ధన చేస్తే వేలమంది ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రయాణించే రోడ్డు అని వెంటనే రోడ్డున పునరుద్ధరించాలని అధికారులకు సూచించారని జరిగింది. అదేవిధంగా ఎల్బీనగర్ నుండి అబ్దుల్లాపూర్మెట్ వరకు జాతీయ రహదారి నుండి ట్రాఫిక్ ను అధిగమించే విధంగా ఉన్న ఈ రోడ్డును నా శాయశక్తులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియజకవర్గగా ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన మీ ముందు ఉంటానని వెంటనే రోడ్డు పునరుద్ధన చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తెలిపారు.

# నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజి స్పీకర్ మదుసూదన చారి

మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :

మేడ్చల్ జిల్లా వాస్తవ్యులు అయిన మద్దోజు నాగరాజు చారి డెంగ్యూ ఫీవర్ తో మరణించండంతో తెలంగాణ రాష్ట్ర మాజి స్పీకర్ మదుసూదన చారి, విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం మేడ్చల్ జిల్లా అద్యక్షులు అన్నోజు కృష్ణచారితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే చనిపోవడం కుటుంబానికి ఇద్దరు పిల్లలకు తీరని లోటన్నారు.మనం ఎంత మంది ఉన్నా తండ్రిలేని లోటును తీర్చలేమని వాపోయారు.కొంతమేరకు అయిన నాగరాజు పిల్లలను అన్నిరకాలుగా సంఘం తరుపున ఆదుకోవడంతో పాటు ఆయన కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం జనగాం జిల్లా అద్యక్షులు దిగోజు నర్సింహ్మా చారి,చిలుకానగర్ డివిజన్ అద్యక్షులు కొండోజు అశోక్ చారి,నాయకులు పుల్లయ్య చారి,లక్ష్మణ చారి,శంకరా చారి,సైదాచారి,రాజు చారి తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయండి

-కమీషనర్ కు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు



మేడిపల్లి (ప్రజా జ్యోతి) :

నవభారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల నరసింహ రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం నాడు పీర్జాదిగూడ కమీషనర్ త్రిలేశ్వర్ రావును కలిసి వినతిపత్రం అందించారు. సందర్భంగా చింతల నరసింహ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యంగా నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసి అ కూడలికి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేసి అంబేద్కర్ ను గౌరవించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొట్టుమంచి సునీల్, సుక్క జయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కేశంపేట అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)



కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ శివారులో బూర్గుల గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య బైకుపై వెళ్తుండగా టిప్పర్ ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న గొల్ల మల్లయ్య అక్కడికక్కడే పడి తీవ్ర గాయాల పాలు అయిన ట్లు తెలిపారు గాయాలైన వ్యక్తిని షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు బైక్ను నూ ఢీ కొట్టిన టిప్పర్ డ్రైవర్ అక్కడినుండి పరార్ కావడంతో పాపిరెడ్డి గూడ గ్రామస్తులు వెంటపడి పట్టుకున్నట్లు తెలిపారు.

# కేశంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నరహరి




కేశంపేట అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి)

కేశం పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నరహరి పదవి బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు ఎస్ఐ పరిధిలోనే శాంతి భద్రతలు నిర్వహించేవారు కేశంపేట పోలీస్ స్టేషన్ సైబరాబాద్ పరిధిలో ఉండడంతో సిఐ నరహరిని ఉన్నత అధికారులు నియమించారు ఆయన సోమవారం రెండున్నర గంటలకు పదవి బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ని ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ అయిన మదర్ డైరీ చైర్మన్ గా పదవి భాద్యతలు చేపట్టిన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచడంతో పాటు సేకరించే క్రమాన్ని మెరుగు పరుస్తామని తెలిపారు.మదర్ డైరీ నాణ్యతకు పెట్టిందిపేరు అని ఆ నమ్మకాన్ని ప్రజల్లో ఉండేవిదంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి,కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవనంపై నుండి కింద పడి భవన కార్మికుడు అక్కడికక్కడే మృతి...

బాలానగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :

భవన నిర్మాణ పనులు చేస్తూ ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కిదపడి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీసచ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్టానికి చెందిన కమలేష్ (43) కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మా నగర్ ఫేస్1 లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఈ మేరకు సోమవారం నిరామణంలో ఉన్న ఐదు అంతస్థుల భవనంపై పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108 సిబ్బంది కమలేష్ ను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించి బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పేకించేది లేదు

**-బాలానగర్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహా రాజు...**

**బాలానగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**



బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా టి. నరసింహ రాజు సోమవారం బాధ్యతలు చెప్పటారు. గతంలో పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా ఉన్న నవీన్ కుమార్ రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు గాని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామన్నారు. బాలానగర్ పరిధిలోని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు పూజా కార్యక్రమాన్ని చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ దంపతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించినారు సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశం మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఊరుకొండ రమాదేవి లలిత యమ్మ భాష కదారి రాజేష్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు మనోహర్ మరియు శేఖర్ రెడ్డి బబ్లు శ్యామ్ వాసు శివ మధుకర్ కార్తీక్ ముదిరాజ్ సాకేత్ అర్జున్ దీపక్ ముదిరాజ్ భావేష్ మొదలగు వారు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించు ఎప్పుడు

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్ అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)**

సిఐటియు మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను ఎందుకు ప్రారంభం కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు రోడ్డు విస్తరణ జరగకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ప్రస్తుతం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని వెంటనే పనులు ప్రారంభం కోసం కృషి చేయాలని అన్నారు లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకులు మహేందర్, చెన్నయ్య,రవీందర్, హైమద్, బాలు, రవి, శ్రీను, నర్సింహా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..




# శాస్త్రీయ కళలను నవతరానికి పరిచయం చేయాలి

**-టీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగే ఉజ్వల్ చందర్**

**ముషీరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

భారతీయ శాస్త్రీయ కళలను నవతరానికి పరిచయం చేయడంతో పాటు ప్రోత్సహించాలని దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగే ఉజ్వల్ చందర్ అన్నారు. సోమవారం నగరంలోని అక్షయ్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో ఆచరించే పండుగలు అన్ని ప్రకృతితో ముడిపడి ఉన్నాయని వీటి ప్రాధాన్యతను తర్వాత తరాలు మర్చిపోకుండా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉజ్వల్ చందర్ సౌజన్యంతో జరిగిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో తార ఆర్ట్స్ అకాడమీ నృత్య కళాకారులు ప్రత్యేకించి కూచిపూడి డాన్స్ డైరెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో కూచిపూడి కళాకారులు ప్రణవి, తుమాటి, శ్రీనిధి, లావణ్య, శ్రావణి, ఐశ్వర్య, దుర్గ, దివ్య కీర్తన, శ్రీమయి హర్షిత, సహస్ర, హిమాన్య, సాన్వి, మహామై, తేజస్విని, సిరి చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



# ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని నిలిపి ప్రపంచ శాంతిని కాపాడాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం మండల కార్యదర్శి జి. కృష్ణ**

**బాలానగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వామపక్ష పార్టీల పిలుపు మేరకు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా బాలానగర్ లో 'వై' జంక్షన్ వద్ద సోమవారం నిర్వహించిన ప్రపంచంలో శాంతిని కాపాడాలని నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం, సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐలాపురం రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ మేరకు సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదం, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ వాతావరణాన్ని సృష్టించి తన ఆయుధాలను యధేచ్ఛగా అమ్ముకోవటం కోసం అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకోవటం క్షమించరాని నేరమన్నారు. అదేవిధంగా పాలస్తీనా, ఇజ్రాయెల్‌ల మధ్య జరుగుతున్న చెదురు, మొదురు సంఘటనలను ఉపయోగించు కుని ఆయా రెండు దేశాల మధ్య శాంతి నెలకొనే విధంగా ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గల్ఫ్ దేశాలను యుద్ధం ద్వారా అనచివేసి ఆయిల్‌పై పెత్తనం చెలాయించటం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఖండిరచాలని, శాంతిని కాపాడాలని, అమెరికా యుద్ధోన్మాదాన్ని పూర్తి స్థాయిలో మోడీ ప్రభుత్వం మద్దతు తెల్పడాన్ని ఖండిరచారు. వెంటనే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని, దీని కోసం ప్రపంచ దేశాలన్నీ ప్రయత్నించాలని కోరారు. యుద్ధాల వల్ల ప్రపంచశాంతి కరువవుతుందని, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వాటిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సామాన్య ప్రజానిక జీవితాలను కాపాడాలని కోరారు. మన దేశ ప్రధానమంత్రి పాలస్తీనాకు మద్దతుగా నిలబడలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.శంకర్, చెన్నకేశవులు, ధర్మారావు, కృష్ణా నాయక్, పి.శంకర్, చంద్రశేఖర్, సీపీఐ నాయకులు మనోజ్ చారి, చంద్రమ్మ, లక్ష్మీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధిలో రాణించాలి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





(ప్రజా జ్యోతి అక్టోబర్07/ తలకొండపల్లి)

స్వయం ఉపాధిలో రాణించి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన అంబటి శ్రీను నిర్మించిన నూతన శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి ఫంక్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయంకృషితో ఎదుగుతూ తమ కుటుంబ సంక్షేమానికి సమాజానికి దోహదపడాలన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ శుభ సందర్భంగా అంబటి శ్రీను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, శతాబ్ద టౌన్షిప్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మాజీ సర్పంచ్ లు రమేష్ యాదవ్, రఘుపతి. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి, సత్యం, రమేష్, జంగయ్య, అంజయ్య, యాదయ్య, కార్యకర్తలు అభిమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**-అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...**

**కూకట్ పల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరికారణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహరిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా మొదలుపెడతారని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు



నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, సిహెచ్ భాస్కర్, యాదగిరి, ముజీబ్, పోశెట్టిగౌడ్, మహేష్, బాబు నాయక్, రాజేందర్, అహ్మద్, అస్లామ్, కృష్ణయాదవ్, సురేష్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్....**

**కూకట్ పల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ లో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కోడిచెర్ల వినోద్ కుమార్, నాని కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలలు నిర్వహించారు. సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దేవాలయ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం



జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , అడబాల షణ్ముఖ, మండలి అనిల్, పులగం సుబ్బు, బిజెపి నాయకులు గున్నాల వినోద్, జి . వినోద్, సూరిబాబు, శ్రీను, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఇన్చార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను మర్యాద పురం కలిసిన గొల్ల జాన్...



**కూకట్ పల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఏఐసీసీ సెక్రటరీ, టీపీసీసీ ఇంఛార్జి విశ్వనాథన్ పెరుమాళ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఎన్ ఎస్ యు ఐ ప్రస్తుత పరిస్థితి గురించి వివరించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ అనేక పోరాటాల తర్వాత మేము తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు చాలా కృషి చేశామని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ 10 ఏళ్ల తర్వాత తెలంగాణాలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.

# పండుగకు ఊరు వెళ్లేవారు ఈ జాగ్రత్తలు పాటించండి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

దసరా పండుగకు ఊరు వెళ్లే ప్రజలు పోలీస్ సూచనలు పాటిస్తూ దొంగతనాల నివారణకు సహకరించాలని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. దసరా పండగకు ఊరెళ్లే ప్రజలు పోలీసు సూచనలు పాటించాలని కోరుతూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వద్ద ప్రచార ఆటోను సోమవారం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఊరికి వెళ్లే సమయంలో ప్రజలు వీలైనంతవరకు విలువైన వస్తువులు నగలు, నగదును ఇంట్లో పెట్టకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. సెంట్రల్ లాక్ చేసిన ఇంటికి బయటి నుంచి గొళ్ళం పెట్టవద్దని, బయట గేటుకు లోపలి నుంచి తాళం వేయాలని, ఇంటి గడప ముందు చెప్పులు ఉంచాలన్నారు. అదేవిధంగా ఇంటి ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని, ఊరికి వెళ్లే సమయంలో ఇంటి పక్కన వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి దొంగతనాలను నివారించాలని ఆయన కోరారు. కాలనీలో అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండి తక్షణమే పోలీసులకు సమాచారం అందించి దొంగతనాలను అరికట్టాడానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏడుకొండలు, అనిల్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు





**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు పాఠశాల ప్రిన్సిపాల్ స్నేహ లత, అరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి రంగురంగుల పూలతో బతుకమ్మ పేర్చి పాఠశాల ఆవరణలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలకు మూడు గ్రామాలు అంతారం కౌకుంట్ల మరియు తల్లారం గ్రామాలను ఎంచుకుని ఆయా గ్రామల కార్యదర్శి ,మాజీ సర్పంచులు, మిగతా వార్డు మెంబర్లు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. అలాగే ఆ గ్రామ మహిళలు కూడా పాఠశాల విద్యార్థులతో జతకట్టి సంబరాలను మరింత ఉత్సాహపరిచారు. అనంతరం మూడు గ్రామాల గ్రామ కార్యదర్శులకు, మాజీ సర్పంచులకు గ్రామ పెద్దలకు పాఠశాల తరపున ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ చిరు సన్మానం చేశారు. పాఠశాల యాజమాన్యం స్వరూప్ రెడ్డి, నల్లా నాయుడు, నాగరాజు, శ్రీనివాస్ వినోద్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని సూచించారు. అనంతరం బతుకమ్మలను పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలా పై బ్రిడ్జి నిర్మించాలని బండి రమేష్ కు వినతిపత్రం అందించిన స్థానికులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్ కు నాలాపై బ్రిడ్జి నిర్మించాల్సిందిగా కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి సోమవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం బండి రమేష్ సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జ్ మంత్రికి తెలిపి నాలాపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయానికి భూమి పూజ చేసిన బండి రమేష్...



**కూకట్ పల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ జింకలవాడలో రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న ఆంజనేయస్వామి దేవాలయానికి సోమవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ భూమి పూజ నిర్వహించారు.

## భవాని దుర్గ మాతను దర్శించుకున్న శాసన సభ్యుని సతీమణి అనుపమ రెడ్డి



**కల్హే ర్ 7 అక్టోబర్ ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అందరు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు పిల్లా పాపలు ఆయురారోగ్యాలతో రైతుల కు మంచి పంటలు పండాలని మొక్కుకున్న రు. చాప్ట(కే )గ్రామంలో దుర్గామాతను నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్. పి.సంజీవరెడ్డి సతీమణి అనుపమా రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. మండల కేంద్రమైన కంర్టి ని సందర్శించి, స్థానిక భవాని మాధవ నంద సరస్వతి స్వామీజీని దర్శించుకున్నారు. పండరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్, శేఖర్ రెడ్డి, సంగారెడ్డి ఉన్నారు.

## దసరా పండుగకు దసరా కానుకగా చంద్రధన గ్రామ పంచాయతీ కి వీధిలైట్ల అందజేత



**(ప్రజా జ్యోతి అక్టోబర్ 07/తలకొండపల్లి)**
తలకొండపల్లి మండల పరిధి చంద్రదన గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీలో దసరా పండుగ నవరాత్రులు పురస్కరించుకొని మన చంద్రధన గ్రామ లిసామాజికవేత్త తవ్డోజు రమేష్ చారి వీధిలైట్లు తన సొంత నిధులతో 10,000 రూపాయల వీధిలైట్లు గ్రామ పంచాయతీలో గ్రామ సెక్రెటరీకి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బక్కి కుమార్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న నిధులు కేటాయించడం లేదని కనీసం దసరా పండుగ ఏర్పాట్లకు వీధిలైట్లు కావచ్చు శానిటేషన్ గ్రామంలో పండుగ వస్తుందని గ్రామ సెక్రెటరీ కి వీధిలైట్లు వెయ్యమని గ్రామ సభలో అడగగా వారు మాకు నిధులు రావడం లేదని చెప్పడం జరిగింది లిరాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల పండుగకు ఉచిత సరుకులు విందులు యాత్రలకు సబ్సిడీలు ఇచ్చినప్పుడు మరి మెజార్టీగా ఉన్నట వంటి హిందూ పండుగలకు ఎలాంటి నిధులు కేటాయించడం లేదని వారు చెప్పడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రామ అభివృద్ధి మీద దృష్టి సారించాలని చెప్పడం తెలిపారు ఈ కార్యక్రమంలో కుమార్,సెక్రటరీ ప్రవీణ్ రమేష్,అయ్యప్ప, మనోహర్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు బాగు చేయించాలని ఎంపీడీఓ కి వినతి పత్రం అందజేసిన బిజేవైయం నాయకులు



**మొయినాబాద్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**
మొయినాబాద్ మండల పరిధిలో పెద్ద మంగళారం గ్రామం నుండి చందానగర్ . రెడ్డిపల్లి. వెళ్లే రోడ్డు చాలా గుంతలతో ఇబ్బందికరంగా మారింది. దీనివల్ల చాలా ప్రమాదాలు జరిగాయి.వెళ్లే రహదారి ప్రధాన వీధి రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. వర్షాకాలం కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం చిత్తడిగా మారి ప్రజలు వాహనదారులు ఈ దారి గుండా నడక సాగించడానికి నాన ఇబ్బందులు పడుతున్నారు. ఇది చందానగర్. రెడ్డిపల్లి నుండి మొయినాబాద్ కి ఇది ప్రధాన రోడ్డు కావడం ఈ మార్గం గుండా నిత్యం పలు మండలాలకు వివిధ గ్రామాలకు రాకపోకలను సాగిస్తుంటారు. అంతేకాకుండా సోమవారం మొయినాబాద్ లో సంతను నిర్వహిస్తుంటారు. దీంతో ముందే వర్షాకాలం చిలుకలు పడితే చాలు ఈ రోడ్డు మొత్తం బురదమయంగా అక్కడక్కడ గుంతలుగా మారడంతో ఈ దారి గుండా ప్రయాణించాలంటే జనాలు జంకుతున్నారు. రోడ్డు చిత్తడిగా గుంతల మయంగా వాహన జారుతూ ఎక్కడ దిగబడతాయని భయపడుతున్న ప్రయాణికులు . పూర్తిగా గుంతలమయంతో కూడి ఉండడం అడిగేస్తే ఎక్కడ జారి పడతామన్న భయంతో తీవ్ర పదరాని పాట్లను ఎదుర్కొంటున్నమంటున్న రెడ్డిపల్లి. చందానగర్. గ్రామస్తులు. తమ బాధల్ని కష్టాల పరిస్థితిని అర్థం చేసుకొనే వారే కరువైపోయారని. ఇకనైనా తమ పడుతున్న తీవ్ర ఇబ్బందులను అర్థం చేసుకొని. ఎంపీడీఓ.ఎంపీఓ వెంకటేశ్వర రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ కుండే.బీజేవైయం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి. రాజ మల్లేష్. సిహెచ్ ఎల్లేష్ గౌడ్. ప్రధాన కార్యదర్శి జగపతి యాదవ్. జగన్ మోహన్ రెడ్డి. శ్రావణ్ కుమార్. షాపురం శ్రీకాంత్. పవన్ కుమార్. వినోద్ కుమార్. శ్రీధర్ చారి. శివకుమార్. బిందు కిరణ్. నిఖిల్. శ్రీకాంత్.

# సేవా దృక్పథం చాటిన పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి



- సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు
- గోనే ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**
ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి గ్రామ ప్రజల కోసం సేవ దృక్పథాని చాటారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల చౌరస్తా నుంచి గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారిపై ఏర్పడ్డ గుంతలను తన సొంత ఖర్చులతో సిసితో పూడ్చి రోడ్డుకు ఇరువైపులా మొరం పోయించారు. గతంలో ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగేవి అని ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కానీ గ్రామస్తుల ఇబ్బందులు గమనించిన మరమ్మతులు చేయించిన గోనె ప్రతాపరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ వాజిద్, మాజీ ఎంపీటీసీ బూర్ల సాయినాథ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, నేతలు ఖాజామోయినుద్దీన్, గోనె జంగారెడ్డి, మల్లని సత్యం, ఎండీ హఫీజ్, గొడిచర్ల మాణిక్యం, శ్రీనివాస్, చానా పాషా తదితులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సవాళ్లను పరిష్కరించడానికి ఐటీ పరిశ్రమ నాయకులతో సమావేశం




సిపి అవినాష్ మహంతి




**శేరిలింగంపల్లి, 07 అక్టోబర్ (ప్రజాజ్యోతి):**
సైబరాబాద్ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఒక ముఖ్యమైన చర్యగా,అవినాష్ మొహంతి, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్, జాయింట్ పోలీస్ కమిషనర్ , ట్రాఫిక్ సైబరాబాద్, ఐటీ పరిశ్రమ ప్రముఖులతో ఉన్నత స్థాయి ఇంటరాక్టివ్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐటీ హబ్‌లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్వల్పకాలిక,మధ్యకాలిక పరిష్కారాలను అన్వేషించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం.అనేక కార్యాచరణ వ్యూహాలు చర్చించబడ్డాయి,వాటితో సహా: వారం అంతటా,రోజులో ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి అస్థిరమైన షిఫ్ట్‌లు మెరుగైన డేటా సేకరణ,అంచనా కోసం ఐటీ కంపెనీలు రాక నమూనాలపై సమాచారాన్ని పంచుకోవడానికి ట్రాఫిక్ ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించడం కోసం ఎత్తైన భవనాలపై కెమెరాల ఏర్పాటు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణను ప్రారంభించడానికి ట్రాఫిక్ మార్షల్స్‌తో మద్దతు, ఈ చొరవ కోసం సి ఎస్ ఆర్ నిధులను సమర్థవంతంగాఉపయోగించుకోవచ్చు. ఉద్యోగుల కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించండి కొన్ని ట్రాఫిక్ ప్రవాహాలను తగ్గించడంలో సహాయపడటానికి రోడ్ల అభివృద్ధి ప్రత్యామ్నాయ మార్గాలను సృష్టించడం రైదుర్గం మెట్రో స్టేషన్‌లో పార్కింగ్ సౌకర్యాలు,బస్ బేలు,ఇమేజ్ టవర్‌లతో సహా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలలో సహాయక సిబ్బందికి ప్రజా రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం.పాదచారుల మెరుగైన కదలికను, ఐటీ పార్కులకు సులభంగా యాక్సెస్ చేయడానికి ఎఫ్ ఓ బి లు ఐటి పార్కులలో కేంద్రీకృత రవాణా వ్యవస్థ/షేర్డ్ షటిల్ ఇన్ఫోసిస్,మైక్రోసాఫ్ట్, మైక్రాన్, విప్రో, టిసిఎస్,కాగ్నిజెంట్, టెక్ మహీంద్రా,డెలాయిట్, డిబిఎస్ టెక్, రియల్‌పేజ్, ఎల్‌టిఐమిండ్‌ట్రీ, బ్రాడ్‌రిడ్జ్, సర్వీస్‌నౌ, జెడ్ఎఫ్, సిటిఆర్ఎల్ఎస్, స్టేట్ స్ట్రీట్, హెచ్ఎస్‌బిసి,అమెజాన్,ఇతరులు ప్రముఖ కంపెనీల నుండి ప్రముఖంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అత్యంత డైనమిక్,వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణ కోసం ఆచరణాత్మక మరియు స్థిరమైన పరిష్కారాలను అమలు చేయడంలో ఈ నిశ్చితార్థం ఒక ఆశాజనకమైన దశను సూచిస్తుంది.

# నూతన గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన దావల్ గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి, పామేన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్క అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాహనదారులను తనిఖీ చేసిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్..!



**నందిగామ, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**
కొత్తూరు మండల కేంద్రంలో జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో షాద్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్సు తప్పకుండా ఉండాలని అనరు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ యాదయ్య, కానిస్టేబుల్ ఎల్లాగౌడ్, మురళి, రామస్వామి, అనిల్ కుమార్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)**
హయత్ నగర్ డివిజన్ పరిధి భూలక్ష్మి నగర్ లో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసినా అమ్మ వారి మండపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో భాజపా నాయకులు సురేష్, వెంకట్ రెడ్డి,అరుణ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**- న్యాలట గ్రామం సుచేరి ఫామ్స్ లో వెల్డింగ్ మిషన్ కు కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదం**



**చేవెళ్ల అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):** విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దుద్గాగు గ్రామానికి చెందిన గూడెం శ్రీనివాస్ తండ్రి రామచంద్రయ్య వయసు 42 సంవత్సరాలు వృత్తి ఎలక్ట్రీషియన్ సోమవారం ఉదయం విద్యుత్ షాక్ తో మరణించారు. చేవెళ్ల పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... గూడెం శ్రీనివాస్ సోమవారం తొమ్మిది గంటలకు న్యాలట గ్రామ పరిధిలో గల "సుచేరి ఫామ్స్" నందు ఎలక్ట్రీషియన్ వర్క్ చేయుటకు వెల్లాడు. అక్కడ ట్రాన్స్ఫారం నుండి ఎంసీకి కలెక్షన్ ఇచ్చారని, ఆ కనెక్షన్ సింగల్ ఫేస్ నుండి వెల్డింగ్ మిషన్ కు కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడని, అతన్ని వెంటనే చికిత్స కొరకు బాధితులతో పాటు పనిచేస్తున్న వ్యక్తులు పీఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ చెక్ చేసి మృతుడు చనిపోయినట్లు తెలపగా అక్కడ నుండి మృతున్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం మీద మృతుని తల్లి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆటోనగర్ నుండి ఉన్న పాత పోచంపల్లి రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి.

**-పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)**

మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి క్రీడా జింకల పార్కు నుండి ఉన్న పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానికులతో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ కు విచ్చేసిన సందర్భంగ ఈటెలను స్వయంగా గోడను నిర్మించి మూసివేసిన పాత పోచంపల్లి రోడ్డు వద్దకు తీసుకువచ్చి చూపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతం నుండి ఉన్న రోడ్లను పునరుద్ధరణ చేస్తుంటే మీరు ఎందుకు ఆపుతున్నారని అధికారులను మందలించారు అని తెలిపారు. పాత పోచంపల్లి రోడ్డు కొరకు ఫారెస్ట్ క్రీడా అధికారులకు పాత రోడ్డు హద్దులను వివరించి వినతిపత్రం అందజేశామని అన్నారు, లోపల నుండి ఉన్న మైల్ రాయి రోడ్డు హద్దులను నిర్మించిన గోడ పైనుండి పర్యవేక్షించి వెంటనే ఈటెల సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి నుండి కూడా వివరాలు అడిగి తెలుసుకుని ఇక్కడున్న సమస్యను వారికి వివరించి వెంటనే రోడ్డును పునరుద్ధరిస్తే వేలమంది వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రయాణించే వెసులుబాటు కలుగుతుందని అధికారులకు సూచించారు. ఎల్బీనగర్ నుండి అబ్దుల్లాపూర్మెట్ వరకు జాతీయ రహదారి నుండి ట్రాఫిక్ ను అధిగమించే విధంగా ఉన్న ఈ రోడ్డును తన శాయశక్తులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియజకవర్గగా ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన మీ ముందు ఉంటానని వెంటనే రోడ్డు పునరుద్ధరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులనే పూజించే సంస్కృతి తెలంగాణ ప్రజలది





**-ప్రముఖ పాత్రికేయురాలు రాణి రుద్రమ**

**-జ్ఞాన సరస్వతి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు సామూహిక బతుకమ్మ ప్రదర్శన, ఇంటింటి హారతి**

**యాచారం, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** దేవి శరన్నవరాత్రులలో భాగంగా నంది వనపర్తి లోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆదివారం సామూహిక బతుకమ్మ - ఇంటింటి హారతి కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలను తీర్కొక్క పూలతో అందంగా ముస్తాబు చేసి తీసుకువచ్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సంబరంగా వేడుకలు జరుపుకున్నారు. సంబరాల్లో పాల్గొన్న రాణి రుద్రమ ముందుగా అమ్మవారిని దర్శించుకుని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రుద్రమ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను మహిళలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ.. పువ్వులతో పూజించే సంస్కృతి ప్రపంచానిదైతే పువ్వులనే పూజించే సంస్కృతి తెలంగాణ ప్రజలది అని అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో, బతుకమ్మ సంబరాలతో ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం వెల్లి విరుస్తుందని అన్నారు. సేవాసమితి మాతృమండలి సభ్యులు రాణి రుద్రమ్మను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, సలహా మండలి సభ్యులు జలంధర్ రెడ్డి, బ్రహ్మాచారి, సమన్వయ ఉత్సవ మండలి సభ్యులు చిన్న జలంధర్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, రాఘవేంద్ర శర్మ, శివ కుమార్, నిఖిల్, సామ సంతోష్, రామనాథం మాతృ మండలి సభ్యులు రుద్రమ్మ, ప్రేమలత, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ మాతృమూర్తులు, యువత, పిల్లలు పాల్గొన్నారు

# క్రీడా స్ఫూర్తితో క్రీడా ప్రతిభను కనబరిచాలి





**- ఏసీపీ కెపివి రాజు, సిఐ శంకర్ కుమార్**

**- మాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆద్వర్యంలో టోర్నమెంట్**

**- డ్రగ్స్ రహిత సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం**

**యాచారం, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** మాల్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ముఖ్య అతిథులుగా ఏసీపీ కెపివి రాజు, సిఐ శంకర్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఎసిపి రాజు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, తమ క్రీడా ప్రతిభను కనబరచాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలను సహజంగా స్వీకరించాలని అన్నారు. నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని క్రీడల నిర్వహణకు తాను ప్రోత్సహిస్తానని తెలియజేశారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ వాడకంతో యువత పెడదోవపడుతున్నారని డ్రగ్స్ను అరికట్టడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కలసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కాళికాదేవి ఆలయ కమిటీ చైర్మన్ గా విద్యాధర్ చారి

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)**

ప్రముఖ సూక్ష్మ కళాఖండాల నిపుణులు విశ్వ బ్రాహ్మణ ముద్దుబిడ్డ డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ చారి కుర్మపల్లి శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,జగత్ జనని శ్రీమత్ కాళికాదేవి అమ్మవారి దేవాలయం నూతన కమిటీ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ యువ బిడ్డలు విద్యాధర్ చారిని చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు విద్యాధర చారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ విద్యాధర చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అమ్మవారి ఆజ్ఞగా భావించి అసంపూర్తిగా



నిలిచిపోయిన అమ్మ వారి ఆలయ నిర్మాణ పనులను కుల పెద్దల విలువైన సలహాలు సూచనలతో,కమిటీ సభ్యుల సహకారంతో పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అందుకు అందరి సహాయ సహకారాలు తనకు అందించాలని ముంజంపల్లి విద్యాధర విజ్ఞప్తి చేశారు. తన నియామకానికి కృషిచేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.